# పుట్టిన ఊరుని, కన్నతల్లిని మరువకూడదు.. వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే...

**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా, పలువురు టిడిపి నేతలు.**



పుట్టిన ఊరుని, కన్నతల్లిని ఎవరూ మరవకూడదని.. వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టేనని మంత్రి పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలంలోని జయలక్ష్మీపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, వెంకట శివుడు యాదవ్ ఇతర ప్రజాప్రతినిధులు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు. శ్రీ నరహరితీర్థ వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మీ మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ... రాప్తాడు నియోజకవర్గంలో ఈ




ఆశ్రమం ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బొమ్మేపర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి శ్రీ సచ్చిదానంద స్వామి అన్నారు. ఈ ఆశ్రమానికి గతంలో చాలాసార్లు వచ్చామని.. అయితే తొలిసారి స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి తన తల్లి పేరుతో ఆశ్రమం నెలకొల్పి.. ఆ మాతృమూర్తికి ఇస్తున్న గౌరవం ఎంతో గొప్పదన్నారు. గతంలో స్వామివారు నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమానికి కూడా తాను హాజరైనట్టు గుర్తు చేసుకున్నారు. ఈ ఆశ్రమం వద్ద కొన్ని అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం నిధులు ఇవ్వాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కోరారు...




# బలిజ విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలను అందజేస్తాం.. పదవ తరగతిలో 550 పైన మార్కులు వచ్చిన వారు అర్హులు..

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న రాయలసీమ బలిజ మహా సంఘం నేతలు.**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బలిజ కులస్థుల విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక పథకం ద్వారా మట్టిలోని మాణిక్యాలకోసం ఉన్నత విద్యను అభ్యసించడం కోసం పదవ తరగతిలో 550 మార్కులనుంచి ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని బలిజ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాయలసీమ బలిజ మహా సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం అనంతపురంలోని శ్రీనివాస నగర్ లోగల బాలాజీ కళ్యాణమండపం నందు జిల్లా రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షుడు శంకరయ్య ఆధ్వర్యంలో జిల్లా నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఉన్నత చదువులకైన పదవ తరగతి పునాదిలాంటిదని, అందుకే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి ఉన్నత చదువుల కోసం నగదు బహుమతి ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని 63 మండలాలలో ఉన్న బలిజ కులస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందుకు 550 నుండి ఆపైన మార్కులు వచ్చిన విద్యార్థులందరూ అర్హులు అని అన్నారు. ఇందుకు గాను ఈ నెల 27వ తేదీ లోపు విద్యార్థుల మార్కుల జాబితా, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూన్ 1 వ తేదీన ఈ పురస్కారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# అంగరంగ వైభవంగా సీతా, రామ, లక్ష్మణ, హనుమ సమేత విగ్రహాలు ప్రతిష్ఠ..

**పట్టు వస్త్రాలను సమర్పించిన ఎంపిపి ఆది యాదవ్..**

**ఘనంగా స్వామివారి పూజా కార్యక్రమాలు..**



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజక వర్గంలోని ముదిగుబ్బ మండలం బి. కొట్టాల గ్రామంలో అంగరంగవైభవంగా శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమ సమేత విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్



అధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి, పూజా కార్యక్రమాలు మంత్రోచ్ఛారణల మధ్య అగ్నిహెూమం, స్వామి వార్ల ఊరేగింపు రథం పై నిర్వహించారు. ఈ రథం ముందు కోలాటం, యక్షగాణంలో భగవంతుడిని స్థుతించారు. ఈ సందర్భంగా సీతరాముల కళ్యాణం కన్నుల పండుగగా జతిగింది.. ఈ కార్యక్రమ సందర్భంగా గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు, భారతీయ సంస్కృతిలో అత్యంత ప్రాముఖ్యమైన వ్యక్తిత్వం అని ఆయన జీవితం మనందరికీ అనేక ఆదర్శాలను మనకు నేర్పించిందన్నారు. శ్రీరాముడు తన జీవితంలో ఎప్పుడూ ధర్మాన్ని వీడలేదనీ, ఆయన న్యాయానికి, ధర్మానికి కట్టుబడి ఉన్నాడన్నారు. ఇది మనకు నిజాయితీ, నైతికతలను ప్రోత్సహించడానికి ప్రేరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద బయన్న , సుబ్బి శెట్టి రామకృష్ణ, శ్రీరాములు, కుమ్మేత నారాయణ, చిన్న బయన్న, బాలకృష్ణ, సూరి, రామకృష్ణ, రామచంద్ర, శేఖర్, కృష్ణయ్య, నాగరత్నం, చిన్నబయప్ప, ఎల్ ఐ సి రమణ, నారాయణ స్వామి తదితరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ వరుస సమావేశాలు.. వైమానిక దళ అధిపతితో భేటీ.. ఉలిక్కిపడ్డ పాకిస్థాన్!

పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత, వ్యూహరచనలో కేంద్ర ప్రభుత్వం బిజీ బిజీగా ఉంది. ఈ క్రమంలోనే ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుస సమావేశాలు నిర్వహించడం కీలకంగా మారింది. ప్రధాని మోదీ ఆదివారం వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత వైమానిక దళం సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు, ప్రధాని మోదీ ఆర్మీ చీఫ్, నేవీ చీఫ్‌లను కూడా కలిశారు. మే 9వ తేదీలోపే పాకిస్తాన్ మీద భారత్ ఎటాక్ చేయబోతోందా? పహల్గామ్‌లో ఉగ్రదాడి చేసిన పాకిస్తాన్‌ని రౌండప్ చేసే ప్రక్రియలో సైనికచర్య ఖాయమా? ఢిల్లీలో సాగుతున్న వరుస సమావేశాలు ఈ విషయాన్నే చెబుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత వ్యూహరచనలో కేంద్రం బిజీ బిజీగా ఉంది. ఈ క్రమంలోనే ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుస సమావేశాలు నిర్వహించడం కీలకంగా మారింది. ఎయిర్ చీఫ్ మార్షల్ %ూాూ% సింగ్ ప్రధాని మోదీతో భేటీ కావడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో ప్రధానమంత్రి నివాసంలో సమావేశమయ్యారు. ఇద్దరి మధ్య 40 నిమిసాల పాటు సమావేశం కొనసాగింది. సరిహద్దుల్లో వాయుసేన సన్నాహకాలను ప్రధాని ఆయన వివరించారు. శనివారం నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి ప్రధానితో సమావేశం అయ్యారు. పాకిస్తాన్‌ను దీటుగా ఎదుర్కోవడానికి నేవీ ఎలాంటి చర్యలు చేపట్టిందో ప్రధానికి త్రిపాఠి వివరించారు. అంతేకాదు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధానితో సమావేశం కావడం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. వైమానిక దళ చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ తో ప్రధాని మోదీ జరిపిన ఈ సమావేశంలో, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత వైమానిక దళం సన్నద్ధత గురించి చర్చించారు. 2019 ఫిబ్రవరిలో పుల్వామాలో జరిగిన చివరి పెద్ద ఉగ్రవాద దాడికి భారత వైమానిక దళం జెట్ విమానాలతో గట్టి బుద్ధి చెప్పింది. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌పై బాంబు దాడి చేయడం ద్వారా ప్రతిస్పందించింది పాక్. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఎయిర్ చీఫ్ మార్షల్ మధ్య జరిగిన ఈ సమావేశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.



పుల్వామా దాడికి పాకిస్తాన్‌కు భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. అప్పటి నుండి భారత వైమానిక దళ బలం దీర్ఘ-శ్రేణి క్షిపణులు, వైమానిక రక్షణ పరంగా గణనీయంగా పెరిగింది. బాలకోట్ దాడి తర్వాత ప్రవేశపెట్టిన రాఫెల్ జెట్‌లు లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించగల క్షిపణులతో అమర్చారు. పుల్వామా దాడి తర్వాత, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని అతిపెద్ద ఉగ్రవాద దాడిగా పరిగణిస్తున్నారు. ఈ కారణంగా, ఈ దాడికి సంబంధించి ప్రధాని మోదీ నిరంతరం ఆర్మీ చీఫ్, ఎయిర్ చీఫ్, నేవీ చీఫ్‌లతో సమావేశమై చర్చిస్తున్నారు. ఈ దాడి ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగింది. ఈ దుర్ఘటనలో, ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్నారు. పర్యాటకులపై కాల్పులు జరిపారు. 26 మంది మరణించారు. అదే సమయంలో, చాలా మంది గాయపడ్డారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధాని మోదీ యాక్షన్ మోడ్‌లో ఉన్నారు. ఏప్రిల్ 29న జాతీయ భద్రతపై ఒక ముఖ్యమైన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు ప్రధాని. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, త్రివిధ దళాల అధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో, ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. సైన్యం ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ విధంగా కావాలంటే ఆ ఆపరేషన్ నిర్వహించుకునే స్వేచ్ఛ ఉందని ప్రధాని స్పష్టం చేశారు. దీంతో త్రివిధ దళాలు దూకుడు పెంచాయి. దీంతో పాకిస్థాన్ వెన్నులో వణుకుపుడుతోంది.

# సబావత్ సాము నాయక్ కి వైసిపి పార్టీ అండగా ఉంటుంది..

**నివాళులు అర్పించిన వైస్సార్సీపీ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాసులు నాయక్..**



వైస్సార్సీపీ కార్యకర్త సబావత్ సాము నాయక్ చిన్న వయసులోనె అకాల మరణం పొందడం బాధాకరమని, సాము నాయక్ కు వైసిపి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వైసీపీ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు ఎమ్. శ్రీనివాసులు నాయక్ విచారం వ్యక్తం చేశారు. వజ్రకరూర్ మండలం రూపా నాయక్ తాండ గ్రామానికి చెందిన సబావత్ సాము నాయక్ అప్పులు బాధలు భరించలేక శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఎస్టీ సెల్ శ్రీనివాసులు నాయక్, సబావత్ సాము నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం సబావత్ సాము నాయక్ చేసిన కృషి మారువలేనిదన్నారు. ఒక మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎస్టీ సెల్ ఎమ్. శ్రీనివాసులు నాయక్ తోపాటు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వడిత్య గోవిందు నాయక్, వైయస్సార్ ఎస్టీ సెల్ జిల్లా ఈసీ మెంబర్ సాకే పురుషోత్తం, అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి సాకే ఆనంద్, సర్పంచ్ కొర్ర శివాజీ నాయక్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయక్, సామా నాయక్, ఉప సర్పంచ్ వెంకటేష్, కరంతోట్ నాగారాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవరలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బాణా..

**నూతన వివాహ వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర రెడ్డి..**



న్యూస్: పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురంలో వెలసిన పెద్దమ్మతల్లి ని తాడిపత్రి చింతల వెంకటరమణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ బాణా నాగేశ్వర రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు దేవర వారు వివాహ ఆహ్వాన మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తాడిపత్రిలో ఆంద్ర నాంచారమ్మ కళ్యాణ మండపంలో పాటిల్ వారి ఆహ్వానం మేరకు వివాహనికి హాజరై నూతన వధూవరులు మదన్ మోహన్ రెడ్డి, మాధురిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాణా నాగేశ్వర్ రెడ్డి తోపాటు జిల్లా సమాచార హక్కు ఉపాధ్యక్షుడు కోటేగంటి నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అంబికా ను కలసిన ముంటిమడుగు, నెట్టం వెంకటేష్ లు..



అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ ను అనంతపురం ఏ డి సి సి బ్యాంక్, డి సి ఎమ్ ఎస్ కు కాబోయే చైర్మన్ లు ముంటిమడుగు కేశవ రెడ్డి మరియు నెట్టం వెంకటేష్ లు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ మేరకు ఆదివారం అంబికా లక్ష్మి నారాయణ క్యాంప్ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా మీరు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఎంపీ అంబికా మనస్పూర్తిగా కోరుకొన్నారు.

# వైసీపీ పాలనలో మానిఫెస్టోను చేతిలో పట్టుకుని నడిచాం.. ఆలూరు సాంబ..

**విజయవంతంగా వై ఎస్ ఆర్ సి పి గ్లోబల్ కనెక్ట్ మీటింగ్...**




వైఎస్సార కాంగ్రెస్ పార్టి ఎనఆరఐ విభాగ గ్లోబల్ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బ్రిస్బేన్‌లో నిర్వహించిన వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ పర్యటన విజయవంతంగా నిర్వహించారు. ప్రవాసాంధ్రుల విశేష ఉత్సాహం, ఆకాంక్షలతో కూడిన చర్చలు ఈ కార్యక్రమాన్ని భావోద్వేగపూరితంగా మలిచాయి. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్న ఒక నాయకుడు మాత్రమే కాదనీ, ప్రజల వ్యక్తీకరణకు ప్రతిబింబం ఆయన నాయకత్వం అని అన్నారు. మానవతా విలువల మీద, నైతిక బాధ్యత మీద వై ఎస్ జగన్ నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల గల సానుభూతి అరుదైనదని అన్నారు. మానిఫెస్టో అంటే ఓ కాగితం కాదు, ఓ ప్రజా ఒప్పందం అని, ఇతర రాజకీయ పార్టీలకు మానిఫెస్టో అంటే ఎన్నికల నాటికి నాలుగు గదుల్లో తయారైన హామీల కాగితం మాత్రమే అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మానిఫెస్టో పాదయాత్రలో 3,648 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజల బాధలను, అవసరాలను వింటూ రూపొందించబడిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 100 శాతం హామీలు అమలు చేశాం అని, ఐదేళ్ల పాటు గర్వంగా మానిఫెస్టోను చేతిలో పట్టుకుని నడిచామని అన్నారు. సమాజాన్ని మోసం చేసే పచ్చ మీడియా అబద్ధాలను తిప్పి కొట్టేందుకు మనం వాస్తవాలతో స్పందించాలన్నారు. జగనన్న వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులదే." అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ బ్రహ్మ రెడ్డి మరియు పలువురు పార్టీ మద్దతుదారులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగీ పుట్టినరోజు వేడుకలు..

**అన్నదానంతోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించిన యోగీ అభిమానులు..**



ఎస్ ఆర్ సి పి సీనియర్ నేత బి. యోగీ పుట్టినరోజు వేడుకలను తన అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రుద్రంపేట అనిల్ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పరిధిలోని గోటుకూరు వద్ద గల బేరాక అంధ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంపేట అనిల్ మాట్లాడుతూ బి ఎన్ ఆర్ కుటుంబంలో మంచికి మారుపేరుగా నిలిచిన యోగీ నిండు నూరేళ్ల ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. బి ఎన్ ఆర్ కుటుంబం పలువురు మంచి కోరే వారని, అలాంటి వారు రాజకీయాలలో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట అనిల్ మిత్ర బృందం సోము, నరేంద్ర, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ ప్రతి ఒక్కర్ని గుర్తిస్తూ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది.. మాజీ ఎమ్మెల్యే అనంత



ఎన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టి బలొపెతం దిశగా పార్టి అధినాయకత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి క్షేత్ర స్థాయిలో పార్టీను బలోపేతం చేయడం పట్ల దృష్టి



పెట్టారు. ఆది నుండి పార్టీకు సేవలందిస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అనంత వెంకటరామిరెడ్డి ని కలిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కలిపిస్తూ అండగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ను గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఉపసంహరించుకోవాలి..

**సుప్రీం కోర్టు తీర్పు ఉన్నతంగా ఉంటుందని ఆశిస్తున్నాము..**

**ముస్లిమ్ మైనారిటీ యూ జే ఏ సి నేతలు..**



భారత రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్ ను వెంట నే ఉపసంహరించుకోవాలని ముస్లిమ్ మైనారిటీ యూ జే ఏ సి నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అనంతలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని వ్యతిరేకిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం తీర్పు ముస్లిం మైనార్టీలు, లౌకికవాదులు, ప్రజలు ఆశించిన రీతిలో ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ,15 ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఆర్టికల్ 25, 26 ప్రకారం ఏ వ్యక్తి అయినా మతాన్ని స్వీకరించి ఆచరించే హక్కు ఉందన్నారు. ధార్మిక కార్యకలాపాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. దీనిని ఉల్లంఘిస్తూ చట్టాలు చేయడం జరిగిందనీ, రాజ్యాంగం పట్ల విశ్వాసం లేని వారు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పైన కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. జార?ండ్ ఎంపీ. నిషికాంత్ దూబె అంతర్యుద్ధం వస్తే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ కన్నా బాధ్యత వహించాలని, సుప్రీం కోర్టు బాధ్యత వహించాలని బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదన్నారు. జార?ండ్ ఎంపీ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యూజెఏసి డిమాండ్ చేస్తోందన్నారు.

